జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట







ఆదివారం 11 అక్టోబర్ 2026 పేజీలు:08



## అన్ని దానాల్లో.. అన్నదానమే మిన్న

- అమావాస్య వేళ "అయ్యప్ప" భక్తుల సేవా సంకల్పం!

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో)**

భక్తి మార్గంలో సేవా భావాన్ని పెంపొందిస్తూ, అన్ని దానాల్లో అన్నదానమే, నిన్న స్ఫూర్తితో అఖిలభారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శనివారం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

మిగతా 2 లో



## చిన్నంబావి మండలంలో
# ఎండుతున్న పంటలు..

- జూరాల నీటి కోసం అన్నదాతల ఎదురుచూపులు

**చిన్నంబావి, అక్టోబరు 10 (ప్రజా జ్యోతి)**

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా పడ్డాయి. వర్షాభావం.. అడుగంటిన భూగర్భ జలాలు.. వెరసి పంటలకు నీటి ఎద్దడి ఏర్పడింది. వర్షాలు కురుస్తాయనే ఆశతో పంటలు సాగు చేసిన రైతులకు నిరాశే ఎదురవుతోంది.పంటలు చేతికొచ్చే సమయంలో నీరందక ఎండిపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. జూరాల నుంచి నీటిని విడుదల చేస్తే పంటలను కాపాడుకోవచ్చని వీపనగండ్ల, చిన్నంబావి మండలాల రైతులు ఆశగా ఎదురుచూస్తున్నారు.ఈ ఏడాది వర్షాలు ఆశించిన స్థాయిలో కురవకపోవడంతో చెరువులు, కుంటల్లోకి పూర్తిస్థాయిలో నీరు చేరలేదు. భూగర్భ జలాలు సైతం పెరగలేదు.

మిగతా 2 లో

# బతుకమ్మ, దసరా వేళ అప్రమత్తం..
# ఇళ్ల భద్రతపై నిర్లక్ష్యం వద్దు!

- పండుగలకు ఊరెళ్తున్నారా? దొంగలకు అవకాశం ఇవ్వొద్దు!
- జిల్లా ప్రజలకు ఎస్పీ జానకి సూచనలు

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 10**

**(ప్రజా జ్యోతి బ్యూరో):**

బతుకమ్మ, దసరా పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని, పండుగల సందర్భంగా సొంతూళ్లకు వెళ్లేవారు తమ ఇళ్ల భద్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి జిల్లా ప్రజలకు సూచించారు. పండుగల సమయంలో ఇళ్లకు తాళాలు వేసి ఊళ్లకు వెళ్లే వారు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, చిన్నపాటి నిర్లక్ష్యంతో దొంగతనాలకు అవకాశం కల్పించవద్దని విజ్ఞప్తి చేశారు.

**విలువైన వస్తువుల భద్రతే ముఖ్యం!**

ఇళ్లలో నగదు, బంగారం, వెండి, ఇతర విలువైన వస్తువులను వీలైనంతవరకు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని ఎస్పీ సూచించారు. ఇంటి ప్రధాన ద్వారంతో పాటు వెనుక ద్వారాలు, కిటికీలకు పటిష్టమైన తాళాలు వేయాలని, సెంట్రల్ లాకింగ్ వ్యవస్థలు, సీసీటీవీ కెమెరాలు, భద్రతా అలారాలు అందు బాటులో ఉంటే వాటిని వినియోగించు కోవాలని తెలిపారు.

మిగతా 2 లో




# 12న డివిజన్, మండల స్థాయి ప్రజావాణి రద్దు

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

ఈనెల 12న డివిజన్, మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం పంటల బాగోగులపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులతో మాట్లాడనున్న నేపథ్యంలో పలు శాఖల అధికారులు రైతు వేదికల్లో విధులు నిర్వహించనున్నారనీ చెప్పారు. ఈ సందర్భంగా మండల, డివిజన్ స్థాయి ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు....



# అమావాస్య వేళ అన్నదానం!

# – అయ్యప్ప భక్తుల సేవా సంకల్పం!

**నాగర్‌కర్నూల్: అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**



భక్తి మార్గంలో సేవా భావాన్ని పెంపొందిస్తూ,అన్నదానమే మహాదానమనే స్ఫూర్తితో అఖిల భారత అయ్యప్ప దీక్షా ప్రచార సమితి ఆధ్వర్యంలో శు క్రవారం అమావాస్య సందర్భంగా అన్నప్రసాద వితరణ నిర్వహించారు.సమితి ప్రథమ వార్షికోత్సవా న్ని పురస్కరించుకొని నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రం లోని శ్రీపూర్ రోడ్డులో శనివారం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేసి, అయ్యప్ప స్వామి భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవాదృక్పథాన్ని పెంపొందించాలనే లక్ష్యంతోనె ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు.ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం పవిత్రమైన సేవగా భావిస్తూ,భక్తి,సేవ,సమాజ శ్రేయస్సు అనే ఆశయాలతో సమితి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు.అమావాస్య పర్వదినాన నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్,వైస్ చైర్మన్ బాదం రమేష్,సమితి జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ గురుస్వామి,రాష్ట్ర కోశాధికారి పుట్ట నరేందర్ గురుస్వామి తో పాటు గురుస్వాములు అనిల్, ముచ్చింతల ఆంజనేయులు,లక్ష్మణ్,సందు మురళి,మలిపెద్ది చంద్రశేఖర్,సునీల్,రాజేష్,మధు,భవాని భాయి,ర వి,ప్రశాంత్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన లో కరెంట్ కష్టాలు!!!!!!!!!!!

## విద్యుత్ సరఫరా సరిగా లేక పంటలకు

## తీవ్ర నష్టం జరుగుతోందని రైతుల ఆవేదన

**మహమ్మదాబాద్ అక్టోబర్ 11 (ప్రజా జ్యోతి)**




మహమ్మద్ మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలోరైతులకు మద్దతుగా శనివారం భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించారు కాంగ్రెస్ పాలనలో కరెంటు కోత వల్ల చేతికొచ్చిన పంట ఎండిపోతుందని పలువురు బి జె పి మండల నాయకులు అసహనం వ్యక్తం చేశారు. మహమ్మదాబాద్ మండలంలో కరెంటు కోత వల్ల రైతులకు తీవ్ర నష్టం జరుగుతోందని రోజుకు కనీసం నాలుగు గంటలు కూడా విద్యుత్ అధికారులు కరెంటు సరఫరా చేయడం లేదని వాపోయారు., "వద్దురా నాయన కాంగ్రెస్ పాలన" అంటూ నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియోజకవర్గం కొడంగల్ లో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా జరుగుతోందని మరి మా మహమ్మాదాబాద్ మండల రైతులు చేసిన పాపం ఏమిటని ఈ సందర్భంగా బి జె పి నాయకులు ప్రభుత్వాన్ని నిలదీశారు. ఈ విషయంపై స్థానిక విద్యుత్ ఏ ఈ తోబిజెపి నాయకులు రైతులు ఫోన్లో మాట్లాడగా సదరు ఏ ఈ స్పందించి విద్యుత్ సరఫరా లో ఫీడర్ సమస్య వల్ల కొంత అంతరాయం జరిగిన విషయం వాస్తవమేనని త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.ధర్నా లో పాల్గొన్న వారిలో మండల అధ్యక్షులు నరసింహ జిల్లా కౌన్సిల్ మెంబర్ కుర్వ కృష్ణ,మండల నాయకులు తిరుపతి రెడ్డి తో పాటు మహ్మదాబాద్ మండల బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నంబావి మండలంలో ఎండుతున్న పంటలు..

మొదటిపేజీ తరువాయి

అయినప్పటికీ వర్షాలు పడతాయనే ఆశతో రైతులు వరి, మొక్కజొన్న, ఉల్లి, మిరప తదితర పంటలను సాగు చేశారు. ప్రస్తుతం కొన్ని పంటలు చేతికొచ్చే దశలో ఉండగా, మరికొన్ని నీరందక ఎండిపోతున్నాయి. వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంటలు కళ్ల ముందే వాడిపోతుండటంతో రైతులు దిగులు చెందుతున్నారు.బోర్లు ఉన్నా తప్పని ఇబ్బందులు భూగర్భ జలాలు అడుగంటడంతో బోర్లలో నీరు తగ్గిపోయింది. దీంతో బోర్ల ఆధారంగా సాగు చేస్తున్న రైతులకూ నీటి కష్టాలు తప్పడం లేదు. మరోవైపు వ్యవసాయానికి పరిమిత సమయం మాత్రమే విద్యుత్ సరఫరా అవుతుండటంతో పంటలకు సకాలంలో నీరందించడం కష్టంగా మారింది. వర్షాలు లేక, బోర్లలో నీరు రాక పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక రైతులు ఆందోళన చెందుతున్నారు.జూరాల నీటితోనైనా ఉపశమనం పంటలను కాపాడుకునేందుకు జూరాల నుంచి గోపాలదిన్నె రిజర్వాయర్‌కు నీటిని విడుదల చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. మరో రెండు మూడు రోజుల్లోనైనా నీటిని విడుదల చేస్తే కొంతమేర పంటలను కాపాడుకునే అవకాశం ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సాగు కోసం పెట్టిన పెట్టుబడులు వృథా అవుతాయేమోనని ఆవేదన చెందుతున్నారు. మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న మండలంగా ఉన్న చిన్నంబావి ప్రాంత రైతుల సమస్యలపై స్పందించి, సకాలంలో నీటిని విడుదల చేసి తమ పంటలను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# అన్ని దానాల్లో.. అన్నదానమే మిన్న

మొదటిపేజీ తరువాయి

సమితి ప్రథమ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని పట్టణంలోని శ్రీపురం రోడ్డులో భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. అయ్యప్ప స్వామి భక్తుల్లో ఆధ్యాత్మిక చింతనతో పాటు సేవా దృక్పథాన్నిపెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. ఆకలితో ఉన్నవారికి అన్నం అందించడం పవిత్రమైన సేవగా భావిస్తూ, భక్తి, సేవ, సమాజ శ్రేయస్సు అనే ఆశయాలతో సమితి కార్యక్రమాలను కొనసాగిస్తున్నట్లు సమితి ప్రతినిధులు స్పష్టం చేశారు . అమావాస్య పర్వదినాన నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు ఎంతో నిష్ట భక్తి శ్రద్ధలతో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, వైస్ చైర్మన్ బాదం రమేష్ ,సమితి జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ గురుస్వామి, తెలంగాణ రాష్ట్ర కోశాధికారి పుట్ట నరేందర్ గురుస్వామి, గురుస్వాములు అనిల్, ముచ్చింతలఆంజనేయులు, లక్ష్మణ్, సందు మురళి, మల్లిపెద్ది చంద్రశేఖర్, రవి, సునీల్ , రాజేష్, మధు, భవాని భాయి, ప్రశాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ, దసరా వేళ అప్రమత్తం.. ఇళ్ల భద్రతపై నిర్లక్ష్యం వద్దు!

మొదటిపేజీ తరువాయి

## సోషల్ మీడియాలో ప్రయాణ వివరాలు వద్దు.!

తాము ఊరికి వెళ్తున్నట్లు, ఇంట్లో ఎవరూ లేరనే విషయాన్ని సోషల్ మీడియాలో స్టేటస్‌లు, పోస్టుల ద్వారా బహిర్గతం చేయకూడదని సూచించారు. ప్రయాణ వివరాలను అపరిచితులతో పంచుకోవద్దని, ఇంటి భద్రతకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని పేర్కొన్నారు. నమ్మకమైన ఇరుగుపొరుగు వారికి సమాచారం అందించి, ఇంటి పరిసరాలపై నిఘా ఉంచేలా చూసుకోవాలని తెలిపారు.

### వాహనాల భద్రతపైనా దృష్టి పెట్టాలి

పండుగలకు వెళ్లే సమయంలో వాహనాలను సురక్షితమైన ప్రదేశాల్లో పార్కింగ్ చేయాలని, స్టీరింగ్ లాక్, వీల్ లాక్ వంటి భద్రతా పరికరాలను వినియోగించాలని ఎస్పీ సూచించారు. ఇంటి బయటకు వెళ్లే ముందు అన్ని తలుపులు, కిటికీలు సక్రమంగా మూసివేశారో లేదో తనిఖీ చేసుకోవాలని, ఇంట్లో ఎవరూ లేని విషయాన్ని ఇతరులకు తెలియకుండా జాగ్రత్త పడాలని తెలిపారు.

### అనుమానాస్పద కదలికలు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వండి

కాలనీలు, నివాస ప్రాంతాల్లో అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానితులను తామే ఎదుర్కొనే ప్రయత్నం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.పండుగల సమయంలో ప్రజల భద్రత కోసం జిల్లా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటారని తెలిపారు. ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, తమ ఇళ్లు, ఆస్తుల రక్షణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.

### అత్యవసర సమయంలో సంప్రదించాల్సిన నంబర్లు:

ఆ జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్: 8712659360 పోలీస్ అత్యవసర సహాయం: 112 పోలీసుల సందేశం ఒక్కటే.. పండుగలు ఆనందంగా జరుపుకోండి.. భద్రత విషయంలో అప్రమత్తంగా ఉండండి!

# ఇందువాసి గ్రామ వలస కూలీలపై ఘోర రోడ్డు ప్రమాదం..

# ఒకరు మృతి, పలువురికి గాయాలు

## మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన జిల్లా ఎస్సీ,ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు కురుమన్న

## బాధిత కుటుంబాలకు కర్ణాటక ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలి

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన కూలీలు ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో ఏసేపు (48) అక్కడికక్కడే మృతి చెందగా, నాగన్న (40) కోమాలోకి వెళ్లినట్లు సమాచారం. మరో ఇద్దరికి తీవ్ర గాయాలవడంతో పాటు, మొత్తం 32









మంది గాయపడినట్లు తెలిసింది. వివరాలకు వెళితే ఇందువాసి గ్రామానికి చెందిన సుమారు 35 దళిత కుటుంబాలు ఉపాధి కోసం మూడు రోజుల క్రితం కర్ణాటక రాష్ట్రంలోని యాదగిరి జిల్లాకు పత్తి ఏరేందుకు వలస వెళ్లారు శనివారం ఉదయం సుమారు 5 గంటల సమయంలో కూలీలు ట్రాక్టర్‌పై పనులకు జాతీయ భారత్ మాల రోడ్డుపై వెళ్తుండగా,ఎదురుగా వచ్చిన ట్రిప్పర్ ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో గాయపడిన వారిని బళ్లారి జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం.



**(బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించాలి)**

ఈ ప్రమాద ఘటనపై జోగులాంబ గద్వాల జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు కురుమన్న స్పందించారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద దళిత కుటుంబాలు పొట్టకూటి కోసం వలస వెళ్లిన సమయంలో ఇలాంటి ఘోర ప్రమాదం జరగడం తీవ్రంగా బాధించిందన్నారు. మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా ప్రమాదంలో గాయపడిన బాధితులు త్వరగా కోలుకునేలా కర్ణాటక ప్రభుత్వం తగిన వైద్య సహాయం అందించాలని కోరారు. మృతుడి కుటుంబంతో పాటు గాయపడిన బాధితుల కుటుంబాలను ఆదుకునేందుకు కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆర్థిక సాయం అందించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.

# రాష్ట్రస్థాయి హాకీ పోటీలకు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుకి ఆహ్వానం

## - అక్టోబర్ 12 నుంచి 14 వరకు రాష్ట్రస్థాయి హాకీ పోటీలు,

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)



జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలో అలం పూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుకి 70వ రాష్ట్రస్థాయి పాఠ శాలల క్రీడా సమాఖ్య (ఎస్‌జీఎఫ్) అండర్17 బాలుర హాకీ టోర్న మెంట్ ఎంపిక పోటీలకు సంబం ధించిన ఆహ్వాన పత్రికను సంబం ధిత అధికారులు మర్యాద పూర్వ కంగా కలిసి అందజేశారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి హాకీ పోటీల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి యువ క్రీడాకారులను ప్రోత్సహించాలని అధికారులు అలంపూర్ నియోజకవర్గ శాసనసభ్యుడు విజయుడుని కోరారు. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ పట్టణంలోని మాంటిస్సోరి హైస్కూల్‌లో అక్టోబర్ 12 నుంచి 14వ తేదీ వరకు ఈ పోటీలు నిర్వహించనున్నారు. అదేవిధంగా అక్టోబర్ 12వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొననున్నారు. అని అధికారులు తెలిపారు.

# నిబంధనలు ఉల్లంఘించి నడుపుతున్న ప్రైవేట్ స్కూల్ మూసివేత.. అధికారుల కొరడా!

ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)

గద్వాల పట్టణంలోని పలు ప్రైవేట్ పాఠశాలలు ప్రభుత్వ ఆదేశాలకు విరుద్ధంగా సెలవు రోజుల్లో కూడా తరగతులు కొనసాగిస్తున్నారన్న సమాచారం జిల్లా విద్యాశాఖ అధికారి , మండల విద్యాశాఖ అధికారులకు దృష్టికి వచ్చింది. దీనిపై తక్షణమే స్పందించిన అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ఈ క్రమంలో పట్టణంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న 'అగస్త్య లోక ముద్ర' ప్రైవేట్ పాఠశాలను అధికారులు నేరుగా పరిశీలించి, వెంటనే మూసివేయించారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా సెలవు రోజుల్లో స్కూళ్లు నడిపితే గుర్తింపు రద్దు చేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని విద్యాశాఖ అధికారులు హెచ్చరించారు.





## జోగులాంబ గద్వాల జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా మాస్టర్ మెన్స్ ఫిజిక్స్ లో సత్తా చాటిన

### - బాడీ బిల్డర్ ప్రభాకర్‌ను ఘనంగా సన్మానించిన మిత్రబృందం

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణానికి చెందిన ఆర్.ఎస్ .జిమ్ ట్రైనర్ ప్రభాకర్ బెంగళూరులో నిర్వహించిన బాడీ బిల్డింగ్ పోటీల్లో టైటిల్ విన్నర్‌గా నిలిచిన సందర్భంగా ఆయన మిత్రబృందం ఘనంగా సన్మానించింది. ఈ సందర్భంగా ప్రభాకర్‌కు మిత్రులు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువా కప్పి, పూలమాలలతో సత్కరించారు. బాడీ బిల్డింగ్ రంగంలో ప్రతిభ కనబరిచి టైటిల్ విజేతగా నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి అయిజ పట్టణానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాల మల్లికార్జున్, 14వ వార్డు కౌన్సిలర్ డా. ఎం. కృష్ణ, మాజీ కౌన్సిలర్ మహేందర్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు చెందిన సూరిబాబు, ప్రవీణ్ రమేష్, విజయ్ భాస్కర్, ఆర్ఎంపీ డాక్టర్ వీరేష్, ఆనంద రాజు, విజన్ ఆంధ్ర రిపోర్టర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రజల భద్రతే పోలీసులు ప్రధాన లక్ష్యం - అయిజ ఎస్సై గురుస్వామి

**అలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

దసరా సెలవుల సందర్భంగా గ్రామస్తులకు మరియు పిల్లలకు అయిజ పోలీసుల పలు సూచనలు పోలీస్ శాఖ తరపున ప్రజలకు విజ్ఞప్తి చేశారు దసరా సెలవుల నేపథ్యంలో గ్రామస్తులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థులు క్రింది జాగ్రత్తలు పాటించాలి. అని గ్రామస్తులకు సూచనలు దసరా పండుగను ప్రశాంతంగా, సంతోషంగా, సోదరభావంతో జరుపుకోవాలి.గ్రామంలో ఎలాంటి గొడవలు, వాగ్వాదాలు, ఘర్షణలకు తావివ్వకూడదు.మద్యం సేవించి వాహనాలు నడపకూడదు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కారులో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. అదేవిధంగాగ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అలాగేఇంటికి తాళం వేసి ఊరికి వెళ్లేటప్పుడు విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలి. అదేవిధంగా ఇంటి భద్రతపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.పండుగల సందర్భంగా కుల, మత విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలి.సోషల్ మీడియాలో తప్పుడు వార్తలు, ఇతరులను రెచ్చగొట్టే పోస్టులు, నిర్ధారణ కాని సమాచారాన్ని ప్రచారం చేయకూడదు.పిల్లలకు మరియు విద్యార్థులకు సూచనలు:దసరా సెలవుల్లో పిల్లలు చెరువులు, బావులు, కాలువలు వంటి నీటి ప్రదేశాల వద్దకు ఒంటరిగా వెళ్లకూడదు.రోడ్లపై ఆటలు ఆడకూడదు. రోడ్డు దాటేటప్పుడు ఇరువైపులా చూసి జాగ్రత్తగా దాటాలి.తల్లిదండ్రులకు తెలియకుండా దూర ప్రాంతాలకు వెళ్లకూడదు.తెలియని వ్యక్తులు ఇచ్చే ఆహారం, బహుమతులు తీసుకోకూడదు. వారి వెంట వెళ్లకూడదు.బాణసంచా కాల్చేటప్పుడు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే కాల్చాలి. ప్రమాదకరమైన పద్ధతుల్లో బాణసంచా ఉపయోగించ కూడదు. మొబైల్ ఫోన్లు, ఇంటర్నెట్ ఉపయోగించేటప్పుడు



అపరిచితులతో వ్యక్తిగత వివరాలు పంచుకోకూడదు.చిన్న పిల్లలను తల్లిదండ్రులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తూ వారి భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలి.ముఖ్యంగా.గుర్తుంచుకోవాలిప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యం. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే 112 అత్యవసర సహాయ నంబర్‌కు ఫోన్ చేయాలి. అదేవిధంగాదసరా పండుగను ప్రతి ఒక్కరూ సురక్షితంగా, ప్రశాంతంగా జరుపుకోవాలని పోలీస్ శాఖ సూచించింది.

## జిల్లా జూనియర్స్ బాలబాలికల ఖో-ఖో ఎంపికలు - సామ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా ఖో- ఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు శీర్ణం నిరంజన్ యాదవ్ అధ్యక్షతన జూనియర్స్ బాలబాలికల జిల్లా జట్టు11-10-2026న,ఎంపికలు నిర్వహించి జూనియర్స్ బాల బాలికల జట్టుకు ఎంపికైన వారు ఈ నెల 15-10-2026 నుండి 17-10-2026 వరకు రంగారెడ్డి జిల్లా లోని సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంఖో-ఖో గ్రౌండ్ లో జరిగే 45వ,రాష్ట్ర స్థాయి ఖో-ఖో జూనియర్స్ ఇంటర్ డిస్ట్రిక్ పోటీలో పాల్గొంటారని జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి సామ రమేష్ కుమార్ తెలిపారు. ఈ ఎంపికలో పాల్గొనే క్రీడాకారులు జనవరి 1-2009 తరువాత పుట్టినరై ఉండాలనీ,ఈ ఎంపికలకు కుహాజరయ్యే క్రీడాకారులు తమవెంట ఒరిజినల్ ఆధార్ కార్డు,బోన ఫైడ్ తో హాజరుకావాలని అన్నారు.ఈ ఎంపికలో నాగర్ కర్నూల్ జిల్లా వారికిమాత్రమే వకాశం ఉంటుందని,ఇతర వివరాలకు కృష్ణ,రవికుమార్,యా దయ్యలను నేరుగా లేదా నెం : 9133148136-9100607060 లో సంప్రదించాలని,జిల్లా ఖోఖో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సామ రమేష్ తెలిపారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని బాధితురాలి వేడుకోలు ప్రజావాణిలో వినతిపత్రం ఇచ్చినా ఫలితం లేదని ఆవేదన



**కేటీ దొడ్డి అక్టోబర్ 10(ప్రజా జ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా కేటీ దొడ్డి మండలం గువ్వలదిన్నె గ్రామానికి చెందిన టి.గోవిందమ్మ, తన భర్త టి.మాశప్పతో కలిసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.తాము ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారమని,వ్యవసాయమే జీవనాధారంగా బతుకుతున్నామని ఆమె తెలిపారు.తమకు ప్రస్తుతం పూరిగుడిసె,ఖాళీ స్థలం మాత్రమే ఉన్నాయని,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను కోరినట్లు గోవిందమ్మ పేర్కొన్నారు.అధికారులు సైతం తమ నివాస స్థలాన్ని వచ్చి పరిశీలించారని తెలిపారు.ఈ విషయమై జోగులాంబ గద్వాల జిల్లా ప్రజావాణి కార్యక్రమంలో కూడా వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు.తమకు ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా మంజూరు చేస్తామని అధికారులు హామీ ఇచ్చినప్పటికీ,ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన సమాచారం ఇవ్వడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.నిరుపేదలమైన తమ పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని,తమ ఖాళీ స్థలాన్ని పరిశీలించి,అర్హత మేరకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి,సంబంధిత అధికారులకు టి.గోవిందమ్మ విజ్ఞప్తి చేశారు.

# "కన్నవారు దూరమైనా.. వారి ఆశీస్సులు శాశ్వతం!"

# తల్లిదండ్రుల ఆశీస్సులే కొండంత బలం!

- పెత్తర మాసం సందర్భంగా శాంతమ్మ, నారాయణ గౌడ్‌లను స్మరించుకున్న
- మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో):**
కన్నవారు కంటికి కనిపించకపోయినా.. వారు నేర్పిన విలువలు జీవితాంతం వెన్నంటే ఉంటాయి! వారి ప్రేమానురాగాలు కాలగర్భంలో కలిసిపోవు.. వారి జ్ఞాపకాలు మనసులో చెరిగిపోవు! తల్లిదండ్రుల అనుబంధంలోని మధురిమను గుర్తుచేసుకుంటూ పెత్తర మాసం పుణ్యదినం సందర్భంగా మాజీ మంత్రి విరసనోల్ల శ్రీనివాస్ గౌడ్ తన తల్లిదండ్రులు శాంతమ్మ, నారాయణ గౌడ్‌లను స్మరించుకున్నారు. తనను ఈ లోకంలోకి తీసుకువచ్చి, జీవితంలో ప్రతి అడుగులోనూ మార్గదర్శకులుగా నిలిచిన తల్లిదండ్రులు భౌతికంగా తన మధ్య లేకపోయినా, వారు నేర్పిన విలువలు, చూపిన ప్రేమ, అందించిన స్ఫూర్తి ఎల్లప్పుడూ తనకు దిక్సూచిగా నిలుస్తాయని ఆయన గుర్తుచేసుకున్నారు.

**జ్ఞాపకాలలో తల్లిదండ్రులు.. మనసులో వారి ఆశీస్సులు!**
మనిషి జీవితంలో ఎంతటి ఉన్నత స్థానానికి చేరుకున్నా, ఆ ఎదుగుదలకు పునాది వేసిన తల్లిదండ్రుల ఋణాన్ని మరచిపోలేరనే భావనను ఈ సందర్భంగా ఆయన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులు అందించిన సంస్కారం, నేర్పిన క్రమశిక్షణ, చూపిన జీవిత మార్గం



ప్రతి ఒక్కరికీ అమూల్యమైన సంపద అని గుర్తుచేసుకున్నారు. పెత్తర మాసం సందర్భంగా తన తల్లిదండ్రుల పవిత్ర ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ తనపై ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు మనకు జన్మనివ్వడమే కాదు.. మన జీవితానికి అర్థాన్ని, మన ప్రయాణానికి దిశను, మన ఎదుగుదలకు పునాదిని అందిస్తారు. వారు భౌతికంగా దూరమైనా.. వారి జ్ఞాపకాలు



మన హృదయంలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. తల్లిదండ్రులను స్మరించుకోవడం అంటే గతాన్ని గుర్తుచేసుకోవడం మాత్రమే కాదు.. వారు మనకు నేర్పిన విలువలను ఆచరణలో పెట్టడం కూడా! పెత్తర మాసం పవిత్ర సందర్భంలో తల్లిదండ్రుల స్మృతులను నెమరువేసుకుంటూ, వారి ఆశీస్సులే తనకు కొండంత బలమనే భావనను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ చాటుకున్నారు.

---

# గద్వాల జిల్లా కలను ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే....

- జిల్లా ఆవిర్భావానికి పదేళ్లు పూర్తయిన సందర్భంగా జేపీసీ, ఉద్యమకారులను సన్మానించిన బిఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి
- బాసు హనుమంతు నాయుడు - మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎస్.కేశవ్
- రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు ,కురవ విజయ్ కుమార్ ,కురవ పల్లయ్య

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**
గద్వాల జిల్లా కేంద్రంలోని శనివారం బీరెల్లి చౌరస్తా నందు సాయి బ్యాంక్వెట్ హాల్ లో తెలంగాణలో కొత్త జిల్లాల ఏర్పాటులో భాగంగా లికేసీఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి పదేళ్లు పూర్తయిన సందర్భంగా బిఆర్.ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గద్వాల జిల్లా ఏర్పాట్లు పాల్గొన్న జేఏసీ, ఉద్యమకారులను బాసు హనుమంతు నాయుడు శాలువాతో ఘనంగా సత్కరించారు అంతక ముందు ప్రాణాలు కోల్పోయిన ఉద్యమకారుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులు అర్పించి,రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి,సంక్షేమం,మౌలిక వసతులను ప్రజలకు చేరువ చేసేందుకే కేసీఆర్ మహత్తర నిర్ణయం తీసుకున్నారని గుర్తుచేశారు. తెలంగాణలో అధికార వికేంద్రీకరణ, పాలనా సంస్కరణల ద్వారా ప్రజలకు ప్రయోజనాలు.. వారి జీవితాల్లో వచ్చిన మార్పులను గుర్తుచేయాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉన్నది' అని పేర్కొన్నారు.. అదేవిధంగాగద్వాల జిల్లా కలను ఈ ప్రాంత ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన ఘనత కెసిఆర్ దే అని అన్నారు.గద్వాల జిల్లా సాధన కోసం జేఏసీలు,ఉద్యమకారులు చేసిన పోరాటం మరువలేనిది అని అన్నారు.. జేఏసీలు,ఉద్యమకారులు చేసిన పోరాటాన్ని చూసే కెసి.ఆర్ గద్వాల జిల్లాను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు.. కెసిఆర్



గద్వాల జిల్లాను ఏర్పాటు చేసి జిల్లా స్థాయిలో మౌలిక వసతులు కల్పించి అద్భుతమైన కలెక్టరేట్, ఎస్పీ ఆఫీస్, మెడికల్ నర్సింగ్ కళాశాలలు రూపదిద్దుకున్నాయని గుర్తు చేశారు...ఈ పదేండ్ల కాలంలో కెసిఆర్ గద్వాల జిల్లా అభివృద్ధికి వేసిన బాటలు నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయాయని అని అన్నారు.ఈ కార్యక్రమంలో జి.రాఘవేంద్ర రెడ్డి,అంగడి బసవరాజ్,కౌన్సిలర్లు సంటెన్న,గువ్వల గోపాల్,నరసింహులు,మోహన్ యాదవ్,చిత్తరి కిరణ్,కమ్మరి రాము,కోటేష్,ఆతుకూరి రెహమాన్, చక్రిధర్ రెడ్డి,ప్రతాప్, బీచుపల్లి, యూసఫ్, శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్ నాయుడు,లక్ష్మారెడ్డి,రఘు నాయుడు,తిమ్మప్ప గౌడ్,అక్బర్ భాష,మాలిక్,నరసింహులు, గోవిందు, అంజి, వెంకటేష్, రాము, మరియు పార్టీ సీనియర్ నాయకులు,





కార్యకర్తలు, జేపీసీ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు....

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, భూంపురంలో బతుకమ్మ పండుగ సంబరాలు!

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



అయిజ మండల పరిధిలోజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, భూంపురశీ లో ఎం. భీమేశ్వర్ రెడ్డి జి. హెచ్.ఎం ఎఫ్.ఎ .సి అధ్వర్యంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఎంతో వైభవంగా, ఆనందోత్సాహాల మధ్య నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ఎంతో ఉత్సాహంగా పాల్గొని, ఆటపాటలతో, బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలు, సంప్రదాయ గీతాలు, అందమైన నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అలాగేఈ వేడుకలు విద్యార్థుల్లో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించడమే కాకుండా, ఐకమత్యం, ఆనందం, సాంస్కృతిక విలువలను చాటిచెప్పాయి. అదేవిధంగా మన సంస్కృతి మన గర్వంఽ మన సంప్రదాయం మన వారసత్వంఽ బతుకమ్మ మన తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని వారు అన్నారు.

# గూడెం ఆంజనేయస్వామి ఆలయానికి కొత్త శోభ

- దసరా సందర్భంగా సొంత ఖర్చులతో రంగులు వేయించిన కానిస్టేబుల్ నరేశ్

**చిన్నంబావి, అక్టోబరు 10 (ప్రజాజ్యోతి)**



సొంతూరుపై అభిమానంతో గూడెం గ్రామానికి చెందిన కానిస్టేబుల్ సింగోటం నరేశ్ తన వంతు సేవ అందించారు. గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయానికి చాలా కాలంగా రంగులు వేయక పోవడంతో కళావిహీనంగా మారింది. దసరా పండుగను పురస్కరించుకొని నరేశ్ తన సొంత ఖర్చులతో ఆలయానికి రంగులు వేయించారు. దీంతో ఆలయం కొత్త శోభను సంతరించుకుంది. సొంతూరిపై మమకారంతో..తాను పుట్టి పెరిగిన గ్రామానికి ఏదైనా చేయాలనే ఉద్దేశంతో ఆలయానికి రంగులు వేయించినట్లు నరేష్ తెలిపారు. భవిష్యత్తులోనూ గ్రామంలోని ఆలయాల అభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని చెప్పారు. దసరా వేళ ఆలయానికి కొత్త రూపు తీసుకొచ్చిన నరేష్ ను గ్రామస్థులు అభినందించారు.

# గద్వాల ఆర్టీసీ డిపో ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఘన విజయం

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

గద్వాల ఆర్టీసీ డిపోలో శుక్రవారం జరిగిన ఆర్టీసీ కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికల్లో ఎంప్లాయిస్ యూనియన్ ఈ. యు భారీ మెజారిటీతో విజయం సాధించింది.డిపోలో మొత్తం 371 ఓట్లకు గాను 363 ఓట్లు పోలయ్యాయి. ఇందులో ఎంప్లాయిస్ యూనియన్ 239 ఓట్లు సాధించి విజయకేతనం ఎగురవేయగా, ప్రత్యర్థి తెలంగాణ వర్కర్స్ యూనియన్ టి. డబ్ల్యూ. యు114 ఓట్లకే పరిమితమైంది. అలాగే జరుపుకున్నారు ఎంప్లాయిస్ యూనియన్ తరఫున పోటీ చేసిన గాల్ రెడ్డి (అధ్యక్షుడు), గిరిరాజ్ (కార్యదర్శి) గెలుపొందగా, విజయం సాధించిన నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.



# కర్ణాటక భారత్ మాల రోడ్డుపై ఘోర ప్రమాదం

- ఒకరు మృతి, మరొకరి పరిస్థితి విషమం
- బాధితులంతా ఇందువాసి గ్రామ దళితులే
- ప్రమాద బాధితులు, కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడిన గద్వాల - ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**



గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన వలస కూలీలు ప్రయాణిస్తున్న సమయంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది, పలువురు గాయపడటం తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ దుర్ఘటన పట్ల గద్వాల శాసనసభ్యుడు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడారు. ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ ఘటన కుటుంబానికి తీరని లోటు కలిగించిన ఈ విషాద సమయంలో వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.అలాగే, ప్రమాదంలో గాయపడిన వారికి ప్రభుత్వ తరఫున ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని, బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలని రాయచూరు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులతో మాట్లాడి చెప్పడం జరిగింది..ఈ క్లిష్ట సమయంలో బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు.

# జిల్లా ఆసుపత్రిలో రోగి సహాయాకులకు అన్నప్రసాద పంపిణీ

**నాగర్ కర్నూల్ : అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి)**



నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డ్ కు చెందిన బూర్గుల నరసింహారావు 2014 నుండి ప్రతి నెలలో ఒక రోజు రోగి సహాయకులకు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలోని రోగిసహాయకులకు అన్నప్రసాదాన్ని పంపిణీచేస్తున్నట్లు ఆయన తెలిపారు.దత్త జయంతి,కార్తీక పౌర్ణమి,అమావాస్య,పౌర్ణమి ప్రత్యేక రోజుల్లో తప్పనిసరిగా నెలలో ఏదైనా ఒక రోజు 150 మంది రోగి సహాయకులకు అన్నప్రసా దం,స్వీట్లు,పండ్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగానె మహాలయ అమావాస్యనుపురస్కరించుకొని శనివారం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్న ప్రసాదం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మహతి,సుధాకర్,గాయత్రీ,గురునాథ్ గౌడ్, హెల్ప్ డెస్క్ఇంచార్జ్ టి.యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు బిడ్డకు అంతర్జాతీయ గౌరవం!

## - సామాజిక సేవలో విశేష కృషికి కుర్వ మల్లేష్‌కు గౌరవ డాక్టరేట్

## - 14 ఏళ్ల ప్రజాసేవకు గుర్తింపు.. అభినందనల వెల్లువ

**మహబూబ్‌నగర్ అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో):**

సామాజిక సేవ, ప్రజా సమస్యల పరిష్కారం, జర్నలిజం రంగాల్లో నిరంతరం కృషి చేస్తున్న భూత్పూర్ మండలం అమిస్తాపూర్‌కు చెందిన జర్నలిస్ట్, ప్రగతి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ (పీఆర్‌డీఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు కుర్వ మల్లేష్‌కు అరుదైన గౌరవం లభించింది. గత 14 ఏళ్లుగా ప్రజాసేవలో ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తిస్తూ యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ ఫర్ లీడర్‌షిప్ అండ్ ఎక్సలెన్స్ గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది.అక్టోబర్ 10న చెన్నైలోని కృష్ణ గాన సభలో నిర్వహించిన 'సోషల్ లీడర్స్, విజనరీస్ కాన్‌క్లేవ్2026' కార్యక్రమంలో ఈ పురస్కారాన్ని అందజేశారు. పాలమూరు ప్రాంతానికి చెందిన వ్యక్తి సామాజిక సేవా రంగంలో ఈ గౌరవాన్ని అందుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**నిరుపేదల సేవే లక్ష్యంగా..**

2012లో ప్రగతి రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీని స్థాపించిన కుర్వ మల్లేష్ అప్పటి నుంచి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. నిరుపేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తుల పంపిణీ, వైద్య శిబిరాలు, రక్తదాన కార్యక్రమాలు, దివ్యాంగులకు సహాయ సహకారాలు అందించడంతో పాటు కరోనా కష్టకాలంలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు.ప్రభుత్వ పథకాలు, సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా అర్హులైన పేదలకు మేలు చేకూరేలా కృషి చేస్తూ, సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ఆయన ముందుకు సాగుతున్నారు.

**ప్రజల గొంతుకగా జర్నలిజంలో..**

2012లో విలేకరిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన మల్లేష్ పలు ప్రముఖ దినపత్రికల్లో పనిచేశారు. అనంతరం మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో ఇన్‌చార్జిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా బ్యూరో ఇన్‌చార్జిగా కొనసాగుతూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో, వాటిని అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ, పేదలకు విద్య, వైద్యం అందుబాటులోకి రావాలనే లక్ష్యంతో సామాజిక సేవను కొనసాగిస్తున్నారు. జర్నలిజాన్ని ప్రజా సమస్యల పరిష్కారానికి వేదికగా మలుచుకుంటూ తనదైన గుర్తింపును సంపాదించుకున్నారు. సామాజిక సేవ, జర్నలిజం రంగాల్లో కుర్వ మల్లేష్ అందిస్తున్న సేవలకు గౌరవ డాక్టరేట్ లభించడంపై పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, జర్నలిస్టులు, సామాజిక కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. వ్యక్తిగత గుర్తింపుతో పాటు పాలమూరు ప్రాంతానికి గౌరవాన్ని తీసుకొచ్చిన ఈ పురస్కారం, ప్రజాసేవలో మరింత బాధ్యతతో ముందుకు సాగేందుకు స్ఫూర్తిని స్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.




# దసరా వేడుకలకు పటిష్ట భద్రత!

## - దుర్గామాత మండపాల నిర్వాహకులు పోలీస్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయాలి

## - డీజేలకు అనుమతి లేదు..

## నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు- జిల్లా ఎస్పీ జానకి

**మహబూబ్‌నగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో):**

దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు, విజయదశమి వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో జరుపుకునేలా మహబూబ్‌నగర్ జిల్లా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతోంది. జిల్లాలోని దుర్గామాత మండపాలు, దేవాలయాలు, పూజా కార్యక్రమాలు జరిగే ప్రాంతాలు, రావణ దహనం నిర్వహించే ప్రదేశాలతో పాటు ప్రజలు అధికంగా గుమిగూడే ప్రాంతాల్లో ప్రత్యేక పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి తెలిపారు.శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని, సమస్యాత్మక ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తామని ఆమె వెల్లడించారు. పండుగల సందర్భంగా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**మండపాల వివరాల నమోదు తప్పనిసరి**

దుర్గామాత మండపాల నిర్వాహకులు తెలంగాణ పోలీస్ శాఖ అధికారిక పోర్టల్‌లో తమ మండపాలకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని ఎస్పీ సూచించారు.
పోర్టల్: "తెలంగాణ పోలీస్ పోర్టల్" (ట్రిజాం:// తీవటవతీవఅఎవ -బతీశ్రీ-ఎఙ్ఫఅశీఅ.అఅఋశ్రీ.ఱఅ/0)

మండపాల ఏర్పాటు సమయంలో ప్రజా రవాణాకు, అత్యవసర వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. భద్రతలో భాగంగా ప్రతి మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడంతో పాటు, 24 గంటల పాటు ముగ్గురు వాలంటీర్లు అందుబాటులో ఉండేలా నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు జాగ్రత్తలు**

మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా అగ్నిమాపక పరికరాలు, నీరు, ఇసుక అందుబాటులో ఉంచుకోవాలని ఎస్పీ సూచించారు. భక్తుల రద్దీకి అనుగుణంగా క్రమబద్ధమైన క్యూలైన్లు ఏర్పాటు చేసి, మహిళలు, పిల్లలు, వృద్ధులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వాలంటీర్ల ద్వారా పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. మండపాల వద్ద, శోభాయాత్రల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ డీజేలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. సాంస్కృతిక, ఇతర ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించే ముందు పోలీస్ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

**అనుమానాస్పద వస్తువులు కనిపిస్తే 112కు సమాచారం**

మండపాల పరిసరాల్లో అనుమానాస్పద బ్యాగులు, వస్తువులు లేదా వ్యక్తులు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డయల్ 112కు లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. మహిళలు, పిల్లలకు ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలీస్ శాఖ సూచించిన నిబంధనలను మండపాల నిర్వాహకులు, భక్తులు తప్పనిసరిగా పాటించాలని, ప్రజల సహకారంతో దుర్గామాత నవరాత్రులు, విజయదశమి వేడుకలను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ జానకి విజ్ఞప్తి చేశారు.



# తుమ్మలపల్లి గ్రామంలో 16 రోజుల కార్యక్రమంలో భాగంగా కూలీలతో సభ నిర్వహించిన

## - జిల్లా కోఆర్డినేటర్ జీ. నరసింహులు

**ఆలంపూర్ అక్టోబర్ 10(ప్రజా జ్యోతి డివిజన్ ప్రతినిధి)**

తెలంగాణ వ్యవసాయ వృత్తిదారుల యూనియన్ ఆధ్వర్యంలో గట్టు మండల పరిధిలో తుమ్మలపల్లి గ్రామంలోజిల్లా కోఆర్డినేటర్ జీ నరసింహులు మాట్లాడుతూ శనివారం తుమ్మలపల్లి గ్రామంలో 16 రోజుల కార్యక్రమంలో భాగంగా కూలీలతో సమావేశ సభ నిర్వహించి సభలో ఆయన మాట్లాడుతూ ఇందువాసి గ్రామము నుండి 38 మంది దళిత కూలీలు యాదగిరి జిల్లాలో పత్తి తీయుటకు 3 రోజులు ముందు వలస వెళ్లడం జరిగింది ప్రతిరోజు మాదిరిగా శనివారం రోజు ట్రాక్టర్ ఎక్కి భారత్ మాల రోడ్డుపైన కూలీలు ప్రయాణిస్తున్న ట్రాక్టర్ ను ట్రిప్పర్ లారీ ఢీకొట్టడం జరిగింది ఈ ఘటనలో యేసోపు 40సం!!లు మరణించడం జరిగింది ఒకరు కోమలేకి వెళ్లడం జరిగింది 35 మంది కూలీలకు తీవ్ర గాయాలు కావడం జరిగింది అలాగే ప్రభుత్వం ఉన్న ఊర్లోనే పేద కూలీలకు పనులు కల్పించి ప్రస్తుతం నిత్యవసర సరుకుల ధరలు దుష్టులో పెట్టుకొని కనీస వేతనాలు చట్టం ప్రకారం కిష్ట్ర పె కమీషన్ ప్రకారంగా స్త్రీ పురుషులకు ఒక్కరోజు వేతనం 920 రూపాయలు సమాన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం అమలు చేసి ఉంటే ఈరోజు ఆ పేద కూలీలు వలస వెళ్లేవారు కాదు వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయేటివి కాదు ఈరోజు వాళ్ళు కుటుంబాలు రోడ్డున పడ్డాయి రెక్కాడితే డొక్కాడని ఒక రోజు పనికి పోకపోతే ఆరోజు పూట గడవని కూలి కుటుంబాలు



తక్కువ వేతనాలకు కుటుంబాలను పోషించుకోలేఖ వలస వెళ్లితే 50 రూపాయలుఎక్కువ వస్తాయి అనే ఉద్దేశ్యంతో వలస వెళ్లి ఈరోజు ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగింది అంతేకాదు ఇటిక్యాల మండలం గోపాల్ దిన్నె గ్రామంలో సువర్ణమ్మ పత్తి తీయుటకు వారి సొంత ఊరిలో పనికి వెళ్లగా విషపురుగు కాటు వేయడం వలన అక్కడకక్కడే ఆమె మరణించడం జరిగింది. ఈ విధంగా కూలీలు మరణిస్తున్న వలన అందుకే ఆ సంఘటితా రంగంలో పనిచేసే కార్మికులకు బీమా సౌకర్యం ప్రభుత్వం కల్పించాలి కూలీ కుటుంబానికి చెందిన పిల్లలకు ఉచిత మెరుగైనవు విద్య వైద్యము కల్పించాలి ఆగస్టు 16వ తారీకు ప్రపంచ ఆహార దినము అని ప్రభుత్వాలు జరుపుకుంటున్నాయి కానీ వాస్తవంగా కూలీలు ఒక్కరోజు మూడు పూటలు అన్నము తినలేని



పరిస్థితుల్లో ఉన్నారు వారు ఎక్కడ జరుపుకుంటారు వారు అన్నారు ప్రపంచ ఆహార దినోత్సవం అదే రోజు ఆకలి దినోత్సవం గా జరుపుకుంటున్నారు. ఇకనైనా స్వగ్రామంలోనే మెరుగైన వేతనాలు పొందే పనులు వి. బి .జి రామీజీలో కల్పించినచో వారు వలస వెళ్లేవారు కాదు కనుక ఇకనైనా స్థానిక బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఎమ్మెల్యే పార్లమెంట్ సభ్యులు మల్ల రవి జిల్లా కలెక్టర్ కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి గాయాలైన వారికి మెరుగైన ఉచిత వైద్యము అందే విధంగా మరియు చనిపోయిన, కోమలేకి వెళ్లిన కుటుంబానికి తక్షణమే 10 లక్షల ఆర్థిక సహాయము అందే విధంగా యాదగిరి జిల్లా కలెక్టర్ తో మాట్లాడే ఆర్థిక సహాయం అందే విధంగా చూడాలని తెలంగాణ వ్యవసాయదారుల యూనియ కోరడం జరిగింది.

# పూల సింగిడిలా పాలమూరు మైదానం.!

## - మహబూబ్‌నగర్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాల ప్రారంభం

## - ఆటపాటలతో అలరించిన మహిళలు.. ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు





**మహబూబ్‌నగర్, అక్టోబర్ 10 (ప్రజా జ్యోతి బ్యూరో):**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబరాలు మహబూబ్‌నగర్‌లో శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల మైదానంలో తొమ్మిది రోజులపాటు నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలను మహిళలు ఉత్సాహంగా జరుపుకున్నారు. వివిధ రకాల రంగురంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి మైదానంలో కొలువుదీర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, కోలాటాలు ఆడుతూ సందడి చేశారు. మహిళల ఆటపాటలు, పూల పరిమళాలు, సంప్రదాయ గీతాలతో కళాశాల



మైదానం పండుగ శోభను సంతరించుకుంది.మహిళలతో కలిసి సందడి చేసిన మేయర్‌నగర మేయర్ జి. మమత మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడుతూ, ఆటల్లో పాల్గొని వారిని ఉత్సాహపరిచారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ ఆడపడుచుల ఆత్మీయతకు, ఐక్యతకు, సాంస్కృతిక వైభవానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రత్యేకతను చాటిచెప్పారు.అలరించిన చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు వేడుకల్లో భాగంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం బ్రహ్మశ్రీ శ్రవణ్‌కుమార్ శర్మ బతుకమ్మ పండుగ మహత్యాన్ని వివరించారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే ఈ పండుగ తెలంగాణ ప్రజల జీవనశైలి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రతిబింబంగా నిలుస్తుందని వేడుకలు చాటిచెప్పాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, కార్పొరేటర్ ప్రవీణ్ కుమార్, మహిళా కార్పొరేటర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, మహిళలు, చిన్నారులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.